జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

శనివారం | 13 | డిసెంబర్ | 2025 ◆ పేజీలు : 4




## విపత్తుల నిర్వహణకు పటిష్ట ప్రణాళిక

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

- వరదలు, ఇతర ప్రమాదాల నియంత్రణపై జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ వీడియో సమావేశం ద్వారా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్

2 లో...






జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- 6 మండలాల పరిధిలోని 160 జీపీలు, 1379 వార్డులలో ఈనెల 14న రెండవ విడత ఎన్నికల పోలింగ్
- 23 గ్రామ పంచాయతీలు, 306 వార్డులలో ఏకగ్రీవం

# రెండవ విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక రెండవ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కామేపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాల పరిధిలో ఉన్న 183 గ్రామ పంచాయతీలు, 1686 వార్డులకు రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేసి నామినేషన్లు స్వీకరించామని అన్నారు.ఒక వార్డుకు నామినేషన్ దాఖలు కాలేదని, 23 గ్రామ పంచాయతీలు, 306 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మిగిలిన 160 గ్రామ పంచాయతీలకు మొత్తం 451 మంది, 1379 వార్డులకు మొత్తం 3352 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారని అన్నారు. ఈ నెల 14న ఆదివారం రెండో విడత ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఎన్నికల నిర్వహణకు 2023 బ్యాలెట్ బాక్సులు, 1831 పోలింగ్ అధికారులు, 2346 మంది ఓపిఓ లను సిద్ధం చేశామని అన్నారు.రెండవ విడతలో 28 లొకేషన్స్ లో 304 క్రిటికల్

మిగతా 2 లో...



# ప్రభుత్వ ఫార్మా రంగ బలోపేతానికి కేంద్రం ఏం చర్యలు తీసుకుంటోంది

- దేశంలో ప్రస్తుతం ఉన్న ఫార్మా పీఎస్ యూలు ఎన్ని
- వాటి ఆధునికీకరణకు ప్రణాళిక ఉందా
- లోక్ సభలో ప్రస్తావించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- లిఖిత పూర్వక సమాధానమిచ్చిన కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** దేశంలో ఫార్మా పీఎస్ యూ పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్) రంగం బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడుతోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు.పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా శుక్రవారం ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ

మిగతా 2 లో...

## ప్రజా సంక్షేమ పథకాలతోనే కాంగ్రెస్ గెలుపు

- అత్యధిక పంచాయతీలు కాంగ్రెస్ వే
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల వల్లే మొదటి దశ పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులే గెలుపొందారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




మిగతా 2 లో...

## భూ వివాదాల పట్ల పోలీసు అధికారులు అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- సమస్యల పరిష్కారం లో అధికారులు వేగం, ఖచ్చితత్వం పాటించాలి
- ప్రభుత్వ యంత్రాంగం పై విశ్వాసం పెంచే విధంగా పని చేయండి
- ఐపిఎస్ ట్రైనీ అభ్యర్థులకు భూ వివాదాలు, శాంతిభద్రతలు, భూ భారతి చట్టం నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక భూ వివాదాలు, భూ చట్టాల పట్ల పోలీసు అధికారులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.హైదరాబాద్ లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా, ఐ.పి.ఎస్. ట్రైనీ అభ్యర్థులకు భూ వివాదాలు,శాంతి భద్రతల నిర్వహణపై ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.కలెక్టర్ తన క్యాంపు కార్యాలయం నుండి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా

మిగతా 2 లో...

## ప్రజా సంక్షేమ పథకాలతోనే కాంగ్రెస్ గెలుపు

(మొదటి పేజీ తరువాయి...)

డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు మంత్రివర్గ సభ్యుల సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతుందని, ఆ ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పల్లెల్లో ప్రజలు కాంగ్రెస్ కే పట్టం కడుతున్నారని అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలిచిన సర్పం చ్ లకు, ఉప సర్పంచ్ లకు,వార్డ్ మెంబర్ లకు అభినందనలు తెలిపారు,అదేవిధంగా గెలిచిన సర్పంచ్ లు ప్రజాపాలనను ప్రజలకు ఇంకా చేరువచేస్తూ పార్టీ ప్రిష్టతకు తోడ్పడాలని, మిగిలి ఉన్న రెండు దశల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులే గెలవబోతున్నారని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికునివలె పని చేయాలని కోరారు.

## ప్రభుత్వ ఫార్మా రంగ బలోపేతానికి కేంద్రం ఏం చర్యలు తీసుకుంటోంది

(మొదటి పేజీ తరువాయి...)

దేశంలో ప్రస్తుతం ఉన్న ఫార్మా పీఎస్ యూల సంఖ్యను, వాటి ఆధునీకరణకు ఎలాంటి ప్రణాళికలు ఆచరిస్తున్నారో వెల్లడించాలని కోరారు. దీనికి కేంద్ర ఆరోగ్యశాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.దేశంలో ఐదు ఫార్మా పీఎస్ యూలు దేశంలో ప్రముఖంగా ఐదు ఫార్మా పిఎస్ యులు ఉన్నాయని కేంద్ర సహాయ మంత్రి తెలిపారు.ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ ఐ డీ పీ ఎల్ రాజస్థాన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ ఆర్ డీ పీ ఎల్, హిందుస్తాన్ యాంటీబయాటిక్స్ లిమిటెడ్ హెచ్ ఏ ఎల్, బెంగాల్ కెమికల్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్(బీసీపీ ఎల్ కర్ణాటక యాంటీబయాటిక్స్ అండ్ ఫార్మాస్యూటికల్ లిమిటెడ్ కే ఏపీఎల్ ఉన్నట్లు తెలిపారు.ఫార్మా పీఎస్ యూల ఆధునీకరణకు కొత్త పథకాలు లేవు ఫార్మా పీఎస్ యూలను ఆధునీకరించి పోటీతత్వాన్ని పెంచేందుకు ప్రత్యేక పునరుజ్జీవన లేదా ఆధునీకరణ పథకాలు ఏవీ ప్రభుత్వం అమలు చేయడం లేదుని కేంద్ర సహాయ మంత్రి పేర్కొన్నారు. ఐడీపీఎల్ కు నిధులు ఇలా ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ ఐ డీపీఎల్ ముగింపు ప్రక్రియ కోసం కేంద్రం గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో భారీ నిధులు కేటాయించిందని వివరించారు. 2022–23 లో ₹2.11 కోట్లు, 2023–24 ₹356.44 కోట్లు, 2024–25 ₹39కోట్లు,2025–26(11.12.2025 వరకు) ₹41.11 కోట్లు మొత్తంగా రూ.397.55 కోట్లు రచించినట్లు తెలిపారు.వెచ్చించినట్లు తెలిపారు.కేటాయింపుతో పోలిస్తే 99.52 శాతం ఖర్చు పూర్తయిందని కేంద్రం వివరించారు.

## రెండవ విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధంజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

(మొదటి పేజీ తరువాయి...)

కేంద్రాలు ఉన్నాయని, అక్కడ సిసి కెమేరాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పటిష్ట బందోబస్తు చేపట్టామన్నారు. రెండవ విడత పంచాయతీ ఎన్నికలలో మొత్తం 2 లక్షల 51 వేల 327 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకొనున్నట్లు,ఇందులో లక్షా 21 వేల 164 మంది పురుష, లక్షా 30 వేల 156 మంది మహిళా, 7 గురు ఇతర ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ కు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా వినియోగించుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# భూ వివాదాల పట్ల పోలీసు అధికారులు అవగాహన కలిగి ఉండాలి

(మొదటి పేజీ తరువాయి...)

ప్రభుత్వ ప్రజా సేవలు, భూ సమస్యల పరిష్కార విధానాలు, కోర్టు వ్యవహారాలు, పోలీసు శాఖతో సమన్వయం, భూభారతి రెవెన్యూ చట్టాల అమలు వంటి కీలక అంశాలపై సమగ్రంగా వివరించారు.అవగాహన కార్యక్రమం అనంతరం ప్రశ్నలు సమాధానాలు సెషన్ నిర్వహించగా, శిక్షణ పొందుతున్న ఐపీఎస్ అధికారులు పాలనా పారదర్శకత, బాధ్యత, క్షేత్రస్థాయి సవాళ్లు, భూసంబంధిత పరిపాలనా మార్పులు, కోర్టు కేసులు తగ్గింపు వంటి అంశాలపై ప్రశ్నలు అడగగా, కలెక్టర్ వాటికి సమాధానాలు ఇస్తూ సమస్యలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర క్యాడర్ లో పని చేయడానికి ఎంపికైన ఐపీఎస్ అధికారులకు కలెక్టర్ ముందుగా అభినందనలు తెలిపారు. భూ వ్యవహారాలకు సంబంధించి కనీస పరిజ్ఞానం ,అవగాహన పోలీసు అధికారులకు ఉండటం వల్ల శాంతిభద్రతల నిర్వహణలో చాలా ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు.గ్రామీణ ప్రాంతాలలో 70 శాతం నేరాలు భూ వివాదాలకు సంబంధించి జరుగుతాయని, అర్బన్ ప్రాంతాలలో కూడా భూ వివాదాలతో నేరాలు పెరగడం పరిపాటి అవుతుందని అన్నారు.భూ వ్యవహారాలకు సంబంధించి కనీస అవగాహన పోలీసు అధికారులకు ఉంటే మరింత మెరుగ్గా శాంతిభద్రతలను పరిరక్షించే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. చారిత్రకంగా తెలంగాణ ప్రాంతంలో అనేక పోరాటాలు భూమికి సంబంధించి జరిగాయని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భూముల విలువలు చాలా పెరిగాయని, దీని వల్ల చాలా వివాదాలు ఏర్పడుతున్నాయని అన్నారు. భూ వివాదాలకు సంబంధించిన కేసులను పోలీసులు ఎవరితో ఇంటారాక్ట్ కావాల్సి ఉంటుంది,ప్రస్తుతం అమలు అవుతున్న భూ భారతి చట్టం వంటి అంశాలను పోలీసు అధికారులు తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి జిల్లాకు రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం అదనపు కలెక్టర్ రెవెన్యూ ప్రత్యేకంగా ఉంటారని కలెక్టర్ తెలిపారు.గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ ఉంటుందని, ప్రతి స్థాయి లో పోలీస్ అధికారులు, రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తే మెరుగైన ఫలితాలు లభిస్తాయని అన్నారు.ఈ వీడియో సమావేశంలో పలు రాష్ట్రాల క్యాడర్ ట్రైనీ పోలీస్ అభ్యర్థులు సోహల్, మనీషా మెహ్రా, రాహూల్, అయేషా ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.




## సర్పంచ్ అభ్యర్థి రేవతికి అండగా రజక సంఘం



**సత్తుపల్లి డిసెంబర్12(ప్రజా జ్యోతి)** స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో గంగారం గ్రామం సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన, గ్రామ పెద్దలు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) వారి సహాయ సహకారాలతో, కాకర్ల రేవతి నీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో దించారు. మధుబాబు రిలీజ్ చేసిన మేనిఫెస్టో చూసి గ్రామస్తులంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ, ఖచ్చితంగా రేవతిని గెలిపిస్తే గ్రామాభివృద్ధి ముందు ఉంటుందని ఏకాభ్రాయానికి వచ్చారు. రేవతిని గెలిపించాలని రజక సంఘం నాయకులు ఏకతాటిపై వచ్చి,ఆమెకు అండగా ఉండి అత్యధిక మెజారిటీ అందిస్తామని ప్రచారం ప్రారంభించారు. మేనిఫెస్టో ప్రజలకు వివరిస్తూ మనకు కావాల్సింది అభివృద్ధి కాబట్టి సర్పంచ్ అభ్యర్థిని గెలిపించుకుందామని ఏకతాటిపై వచ్చారు. అదేవిధంగా ఏడవ వార్డులో నిలబడిన కావేటి అప్పారావుకు అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ఉన్నారు.

## విపత్తుల నిర్వహణకు పటిష్ట ప్రణాళిక



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** విపత్తుల నిర్వహణకు పటిష్ట ప్రణాళిక సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.వరదలు, పరిశ్రమ ప్రమాదాలు, ఇతర ప్రమాదాల నియంత్రణపై జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ మేజర్ జనరల్ సుధీర్ బాహల్ వీడియో సమావేశం ద్వారా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.వరదలు వచ్చినప్పుడు, పరిశ్రమలలో ప్రమాదాలు జరిగినప్పుడు, ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు స్పందించాల్సిన తీరుపై జిల్లాలలో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించాలని, దీనికి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించి పలు సూచనలు చేశారు.అనంతరం అధికారులతో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరదలు,పరిశ్రమ ప్రమాదాలు,ఇతర ప్రమాదాలు సంభవించినప్పుడు అధికార యంత్రాంగం స్పందించాల్సిన తీరుపై మాక్ ఎక్సర్సైజ్ నిర్వహణకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు.జిల్లాలో భారీ వరదల సమయంలో నీటి విడుదల కోసం పైనున్న ప్రాంతాలు, దిగువ ప్రాంతాలతో సమన్వయం చేసుకుంటూ ఉండాలని అన్నారు. విపత్తుల సమయంలో వెంటనే ఎన్.డి.ఆర్.ఏఫ్., ఆర్మీ, ఎస్.డి.ఆర్.ఎఫ్. వంటి ఏజెన్సీలకు సమాచారం వెళ్లేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ సహాయ సంచాలకులు నకుల్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ వల్ల భరణి పాడులో ఇల్లు దగ్ధం

**వేంసూరు డిసెంబర్ 12ప్రజా జ్యోతి** న్యూస్ మండల పరిధి లోని భరణిపాడు గ్రామంలో షాట్ సర్క్యూట్ వల్ల జంజు సత్యనారాయణ ఇల్లు కాలిపోయింది చాలా వస్తువులు కాలి పోయాయి బట్టలు బీరువాలో డబ్బులు మరియు కొంత ఆస్తి నష్టం జరిగింది కుటుంబము దీనస్థితిలో ఉన్నారు ప్రభుత్వ వారు వారి కుటుంబాలకు చేయూతని వ్వాలని గ్రామస్తులు బంధువులు కోరుతున్నారు




## 14న టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా మహాసభ

- తప్పడు ప్రచారాలు, అక్రమ వసూళ్లపై అడ్ -హాక్ కమిటీ హెచ్చరిక
- మామిడి సోమయ్యకు సంఘంతో సంబంధం లేదనడం అవివేకం
- జర్నలిస్టుల హక్కులు– సంఘ బలోపేతంపై కీలక నిర్ణయాలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** స్థానిక తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా మహాసభ ఈ నెల 14న జిల్లా కేంద్రంలో జరగనున్నట్లు అడ్ హక్ కమిటీ కన్వీనర్ టి.ఎస్. చక్రవర్తి, కో–కన్వీనర్లు అర్వపల్లి నగేష్,నానబాల రామకృష్ణ, అంతోటి శ్రీనివాస్, వందనపు సామ్రాట్ లు తెలిపారు. ఈ మహాసభను ఫెడరేషన్ వ్యవస్థాపకులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా,వారికి సంఘంతో సంబంధం లేదని ప్రచారం చేయడం అవివేకమని స్పష్టం చేశారు.జిల్లా మహాసభల పేరుతో కొందరు వ్యక్తులు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నట్లు సమాచారం లభించిందని, టీడబ్ల్యూజేఎఫ్ పేరుతో జరిగే ఏ వసూళ్లనైనా కఠినంగా ఖండిస్తున్నామని కమిటీ సభ్యులు హెచ్చరించారు.రాష్ట్ర,జిల్లా కమిటీల కాలపరిమితి ముగిసినా పదవుల్లో కొనసాగుతూ తప్పుడు ప్రకటనలు చేస్తున్న వారిని జర్నలిస్టులు గమనిస్తున్నారని పేర్కొన్నారు.ఈ మహాసభలో జిల్లా కమిటీ పునర్వ్యవస్థీకరణ,జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ స్కీమ్,అక్రిడేషన్ కార్డులు, మహిళా జర్నలిస్టుల పరిరక్షణ – హక్కులు వంటి ముఖ్య అంశాలపై చర్చించాలని నిర్ణయించినట్లు తెలిపారు.మహాసభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టి.డబ్ల్యూ.జే.ఎఫ్ జిల్లా నాయకులు వంగా పుంగమ గౌడ్,కప్పల మధు,అమరబోయిన ఉపేందర్,కందరబోయిన కృష్ణ,కాసోజు శ్రీధర్, షకీల్,నజీర్,స్వర్ణ,అఖిల్,ప్రణయ్ హేమంత్,కాశి,శశి శివకుమార్,అర్జున్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ల ను, ఇన్చార్జిల్లను పత్రాలు అందజేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** శుక్రవారం తుమ్మల క్యాంపు కార్యాలయం లో నూతనంగా ఎన్నికైన రఘునాథ పాలెం మండలం గ్రామ పంచాయతీ సర్పంచుల సమావేశం నిర్వహించబడినది. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను శాలువా కప్పి అభినందన పత్రం అందజేసి,ఆ గ్రామాలకు నియమించబడిన ఇన్చార్జిని కూడా శాలువా కప్పి సత్కరించిన మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు నిదర్శనమే పంచాయితీ ఎన్నికల ఫలితాలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన ప్రజానీకానికి ధన్యవాదాలు నూతనంగా ఎన్నికయిన సర్పంచ్ లకు శుభాకాంక్షలు కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా నిలబడి పార్టీని గెలిపించారు.హామీలు అమలు చేసే బాధ్యత నాది గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ లదే క్రియాశీల పాత్ర రాజకీయాల్లో ఒపిక సహనం ఉండాలి.ఓటు వేయమని అడగలేదు.ప్రజా పాలన చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచారు.గ్రామాల్లో వివాదాలు లేకుండా ప్రజలందరూ మెచ్చేలా సర్పంచ్ లు పనిచేయాలి.సర్పంచ్ అభ్యర్థుల గెలుపులో నిలిచిన పార్టీ ఇన్ ఛార్జ్ లకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

## ఏకగ్రీవ అయినా పంచాయతీలలో ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి









**వేంసూరు డిసెంబర్ 12 ప్రజాజ్యోతి న్యూస్ :** మండలంలోని ఏకగ్రీవమైన పంచాయతీలో ఉపసర్పంచ్ లో ఎంపిక పూర్తి అయింది, మండలంలో మూడు పంచాయతీలు ఏకగ్రీవ అయిన విషయం పాఠకులకు తెలిసిందే ఎర్రగుంట పాడు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా చిలక వసంతరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు రేగుల కార్తీక్ ఉప సర్పంచ్ గా ఎంపికయ్యారు, పల్లెవాడ గ్రామ పంచాయతీ నుండి పోట్లపల్లి శ్రీదేవి సర్పంచ్ గా ఏకగ్రీవంగా గ్రామస్తులు ఎన్నుకున్నారు అదే గ్రామం నుండి కొత్తపల్లి కుటుంబరావుని ఉపసర్పంచ్ గా ఎన్నికయ్యారు,వైయస్ బంజర పంచాయతీ కణమతిరెడ్డి రెడ్డి రంగారెడ్డి సర్పంచ్ గా నియమితులయ్యారు ఉప సర్పంచ్ గా దొడ్డ వెంకటరెడ్డి ఎన్నుకున్నారు సదరు పంచాయతీలలో ఉపసర్పంచ్ ఎన్నిక పూర్తయింది.

## తిరుమలాయపాలెం లో మిత్రపక్షాల ప్రచార జోరు బ్యాట్ గుర్తు హవా

- ♦ బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొండబాల వెంకటేశ్వర్లు
- ♦ గ్రామ అభివృద్ధే నా ధ్యేయం
- ♦ సర్పంచ్ అభ్యర్థి బానోతు విజయ



**తిరుమ లాయ పాలెం, డిసెంబర్ 12, ప్రజాజ్యోతి:** తిరుమ లాయ పాలెం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీలో పాలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు సూదన్, మాజీ సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు ఆశీస్సులు పూర్తి సహకారంతో బానోత్ విజయ బ్యాట్ గుర్తుకు ప్రచారం వేగంగా ముందుకు సాగుతోంది గ్రామంలోని సిపిఎం బిజెపి బిఆర్ఎస్ పార్టీల సమన్వయంతో గ్రామంలో జరుగుతున్న విస్తృత ప్రచారానికి ప్రజలు భారీగా స్పందిస్తున్నారు బ్యాట్ గుర్తు విజయం ఖాయమని గ్రామంలో ప్రజాభిప్రాయం బలపడుతోంది ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తిరుమలాయపాలెం గ్రామాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పథంలో తీసుకువెళ్లామని ప్రతి ఇంటి అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు గ్రామ ప్రజలు తమ అభ్యర్థిపై పై ఉంచిన విశ్వాసాన్ని గౌరవించి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్న బానోత్ విజయ తాగునీరు, రహదారులు, స్ట్రీట్ లైట్లు, డ్రైనేజీ వంటి ప్రాథమిక సదుపాయాలను మరింత విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు గ్రామాభివృద్ధికి అనుభవం ఉన్న నాయకత్వం అవసరమైందని తానే ఆ బాధ్యతను నిర్వర్తిస్తానని పేర్కొన్నారు యువత, మహిళలు, పెద్దలు విస్తృతంగా పాల్గొంటున్న ప్రచారంతో గ్రామంలో ఉత్సాహం పెరిగింది ప్రజలు తమ సమస్యలను పరిష్కరించగల అభ్యర్థి బానోతు విజయ అని భావించి బ్యాట్ గుర్తుకు బలమైన మద్దతు ఇస్తున్నారు ప్రజల్లో పెరుగుతున్న హవాతో తిరుమలాయపాలెంలోఎన్నికల్లో బ్యాట్ గుర్తు ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం ప్రజల్లో కలిగిందని అన్నారు ప్రజలంతా ఆలోచించి మిత్ర పక్షాలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బానోతు విజయ బ్యాట్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరుతున్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్, సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, టిఆర్ఎస్ మండల నాయకులు కొమ్ము వీరబాబు, చిర్ర చిరంజీవి, కొమ్ము రాఘవులు, నేలమర్రి బాబు సిపిఎం మండల్ నాయకులు నెర్సుల వెంకటేశ్వర్లు, కొలిచలం స్వామి, కొమ్ము వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల లో అభ్యసన ఫలితాల సాధనకు కృషి చేయండి

- ♦ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి, ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ



**తిరుమలాయపాలెం, డిసెంబర్ 12, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలంలోని వివిధ పాఠశాలలను శుక్రవారం సందర్శించిన జిల్లా అకాడమిక్ అధికారి. మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల ఎర్రగడ్డ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొక్కిరేణి, కేజీబీవీ తిరుమలాయపాలెం పాఠశాలలను సందర్శించి విద్యార్థుల అభ్యసన స్థాయిలను పరిశీలించారు ప్రతి పాఠశాలలోనూ తరగతి గది బోధనను పరిశీలించిన అనంతరం విద్యార్థులతో ఇంటర్ ఆక్ట్ అయ్యారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి తల్లిదండ్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల పైన నమ్మకంతో పాఠశాలను పంపిస్తున్నారని పాఠశాల వారికి రక్షణ భద్రత ఇవ్వటమే కాకుండా నాణ్యమైన విద్య అందేలా విద్యార్థులందరిలో మెరుగైన అభ్యసన ఫలితాల సాధనకు విద్యార్థులకు తోడ్పడాలని సూచించారు వివిధ పాఠ్య, సహా పాఠ్య కార్యక్రమాలను సమర్ధవంతంగా పాఠశాలలో అమలు చేయాలని కోరారు. ప్రతి విద్యార్థి తమ తమ తరగతి వారి, సబ్జెక్టు వారి అభ్యసనా స్థాయిలను అందిపుచ్చుకునే విధంగా కృత్యాదార బోధన చేయాలని, దీనికి అనువైన బోధన అభ్యసన సామాగ్రిని తయారు చేసుకుని వినియోగించడం ద్వారా, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించవచ్చని సూచించారు.

## వేంసూరు మండలంలో సత్తుపల్లి శాసన సభ్యురాలుమట్టా రాగమయి ప్రచారం



**వేంసూరు డిసెంబర్ 12 ప్రజాజ్యోతి** వేంసూరు మండలంలోని గ్రామపంచాయతీ ఎన్నికల్లో పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు మరియు వార్డు సభ్యులకు ఎన్నికల ప్రచారం నిర్వహించిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు. కేజీ మల్లెల పంచాయతీలో మట్టా కి ప్రజలు భారీగా స్వాగతం పలికారు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందుతాయని ఈ సందర్భంగా రాగమయి తెలిపారు

## సైన్స్ ఫెయిర్ విజయవంతానికి కృషి చేయండి

- సన్నాహక సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని పిలుపు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఈనెల 20 మరియు 21 తేదీలలో ఎస్ ఎఫ్ ఎస్ హైస్కూల్ బల్లేపల్లి నందు జరిగేటువంటి సైన్స్ ఫెయిర్ మరియు ఇన్స్పైర్ ఎగ్జిబిషన్ కోసం ఏర్పాటు చేసిన కమిటీ కన్వీనర్ల మరియు సభ్యుల సన్నాహక సమావేశం శుక్రవారం సైన్స్ మ్యూజియంలోని సెమినార్ హాల్లో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండల విద్యాశాఖ అధికారులు అన్ని మేనేజ్మెంట్ల ప్రధానోపాధ్యాయులు మరియు సైన్స్ టీచర్లు బాగా కృషిచేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు.అదేవిధంగాకమిటీ కన్వీనర్లు సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి కమిటీ సభ్యులు ఇది తమ సొంత కార్యక్రమంలా భావించి పాల్గొనాలని ప్రతి కమిటీ కన్వీనర్, సభ్యులు వారి వారి విధులు బాధ్యతలు తెలుసుకొని మసులుతూ జాగ్రత్తగా ఉండాలని మొత్తం మీద ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా విద్యార్థులకు ఒక శాస్త్రీయ ఆలోచన దృక్పథం పెంపొందించ చేయడంలో సైన్స్ ఫెయిర్ర యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలని కోరారు.సైన్సు ఎగ్జిబిట్ల పంపడం కోసం ఆన్లైన్ రిజిస్ట్రేషన్ గూగుల్ ఫారం ని పంపడం జరిగిందని ఈ రిజిస్ట్రేషన్ ఫారం లింకుని 18వ తేదీ రాత్రి వరకు పూర్తి చేయాలని కోరారు.అదేవిధంగా ఎలాంటి ఆఫ్లైన్ ఎంట్రీలు, స్పాట్ ఎంట్రీలు ఉండవని గుర్తు చేశారు.ఈ సమావేశంలో కోఆర్డినేటర్ రామకృష్ణ,. జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి, సీఎంవో ప్రవీణ్ కుమార్,జి సి డి ఓ రూబి డీసీబీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, సైన్స్ ఫెయిర్ కార్యనిర్వాహక సభ్యులు శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారులు శైలజాలక్ష్మి శ్రీనివాసరావు రాములు వెంకటేశ్వర్లు వీరస్వామి మురళీ మనోహర్ రావు మరియు ప్రధానోపాధ్యాయుల సంఘం బాధ్యులు, వివిధ యూనియన్ల రాష్ట్ర, జిల్లా కమిటీ బాధ్యులు మరియు, సబ్జెక్టు ఫోరంలలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కమిటీ కన్వీనర్లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వేంసూరు సీపీఎం సర్పంచ్ అభ్యర్థి రాణీ రుద్రమ్మదేవి ప్రచారం"



**వేంసూరు,డిసెంబర్12( ప్రజావజ్యోతి )న్యూస్:** వేంసూరు మండల కేంద్రం సర్పంచ్ స్థానానికి సీపీఎం బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేసిన రాయల రాణీరుద్రమ్మదేవి శుక్రవారం బీసీ కాలనీలో గడప గడపకు కాలినడకన తిరుగుతూ,కరపత్రాలు పంచుతూ ప్రచారాన్ని చేశారు.గ్రామంలో అపరిష్కృతంగా ఉన్న 18 రకాల ప్రజా సమస్యల పరిష్కారం కోసం అందరి సహకారంతో పోరు చేస్తాననీ,పేదలు తమ చెమట చిందించి ఇచ్చిన చందాలతో ముద్రించిన కరపత్రం అని ఎప్పటికీ దాచుకోవాల్సిన కరపత్రం ఇస్తున్నా అని ప్రజలకు అవగాహన కల్పించారు.డబ్బు,మద్యంకు మన తలరాతలు మార్చే ఓటును అమ్ముకోవద్దని నిజాన్ని గెలిపించాలని సీపీఎం అండగా ఉంటుందని హామీ ఇస్తున్నారు.ఆశయం కోసం శ్రమించేది ఎవరో పదవులు కోసం పని చేసేది ఎవరో ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో:సీపీఎం మండల కమిటి సభ్యులు మల్లూరు చంద్రశేఖర్,పొన్నంపల్లి ప్రసాద్,అర్వపల్లి జగన్మోహన్ రావు,మోరంపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి కి సన్మానం



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప ఘనవిజయం సాధించిన గౌరవ పెద్దలు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా గ్రామస్తులు కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ నాయకులు మేకల రమేష్ కుంపటి రమేష్ కొరకొప్పుల వెంకయ్య కుంపటి రమేష్ గరికపాటి పౌలు రమేష్.

## ఇంటింటి ప్రచారం బొడ్డు రోజాలక్ష్మి

♦ గెలుపు దిశగా బి.ఆర్.ఎస్



**సత్తుపల్లి డిసెంబర్12(ప్రజా జ్యోతి)** స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో బుగ్గపాడు బి.ఆర్.ఎస్ అభ్యర్థిగా బొడ్డు రోజాలక్ష్మీ ఇంటింటి ప్రచారంలో ముమ్మరం చేశారు. గడపగడపకు వెళుతూ ప్రతి ఒక్కరిని పరిచయం చేసుకుంటూ,మీ అందరి ఆశీస్సులు కావాలి, ఆశీర్వదించండి, మంచి పరిపాలన అందిస్తానని, ఉంగరం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఒక్కరిని వేడుకున్నారు. ఆమెను అందరూ సాదరంగా ఆహ్వానిస్తూ,దీపారాధనతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రోజాలక్ష్మి మాట్లాడుతూ గ్రామస్తుల ఆశీస్సులతో మంచి మెజారిటీ ఇవ్వాలని,మంచి పరిపాలన అందిస్తానని,గత ప్రభుత్వ కాలంలో అభివృద్ధికి డోకా లేకుండా పరిపాలన అందించారని, మీ ఊరు వ్యక్తిగా నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే, మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రచారం చేశారు. గత ప్రభుత్వ కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే గెలుపునకు దోహదచేస్తాయని ఆమె తెలియజేశారు. ఆమె వెంట బి.ఆర్.ఎస్ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు జరగనున్న నవోదయ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

♦ మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్



**మధిర ప్రజాజ్యోతి :** జాతీయస్థాయిలో జవహర్ నవోదయ విద్యాసంస్థల్లో ప్రవేశం కొరకు మధిర టీవీఎం ఉన్నత పాఠశాలలో నేడు నిర్వహించబోయే ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మధిర మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం మధిర టీవీఎం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నవోదయ పరీక్ష ప్రవేశ పరీక్షకు ఇంగ్లీష్ మీడియం నుంచి 138 మంది తెలుగు మీడియం నుంచి 30 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. నవోదయ ప్రవేశ పరీక్షకు హాజరు కానున్న విద్యార్థుల హాల్ టికెట్ లో టీవీఎం ఉన్నత పాఠశాలకు బదులు టీవీఎం గర్ల్స్ ఉన్నత పాఠశాల గా నమోదు అయింది కావున విద్యార్థులందరూ మెయిన్ రోడ్ లోని టీవీఎం ఉన్నత పాఠశాల ఒకటే పరీక్షా కేంద్రం కావున అందరూ సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఉదయం 11:30 గంటల తర్వాత పరీక్షా కేంద్రాలను అనుమతించారు కావున ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఆయన సూచించారు. ఈ పరీక్షలకు పాలేరు నవోదయ నవోదయ విద్యాలయ సమితికి చెందిన టీ జ్యోతిర్మయి సెంట్రల్ లెవెల్ అబ్జర్వర్ గాను మధిర మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ బ్లాక్ లెవర్ అబ్జర్వ్ గాను పెన్మత్స భీమరాజు సెంటర్ సూపరింటెండెంట్ గాను వ్యవహరించనున్నారు.

## చెరుకుపల్లి సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థిగా బొమ్మారెడ్డి

♦ పక్కా గెలుపుతో ప్రచారం

♦ సిపిఐ,కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి





**సత్తుపల్లి డిసెంబర్12(ప్రజాజ్యోతి):** సర్పంచ్ ఎన్నికల్లో చెరుకుపల్లి గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం,స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్, సిపిఐ పార్టీ కలిపి బలపరిచిన అభ్యర్థి బొమ్మారెడ్డి విజయ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం అంటున్న స్థానికులు. గతంలో కూడా వారి మాతృమూర్తి, ఆయన కూడా సర్పంచి పదవులు చేసి ఎంతో సేవ ప్రజలకు అందించారని, ప్రస్తుత రాజకీయాల్లో సిపిఐ కాంగ్రెస్ తో కలిపి నన్ను ఎంచుకోవడం అభినందనీయమని, ప్రజలందరూ ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని,ప్రచారాన్ని ముందుకి కొనసాగిస్తున్నారు. అధిష్టానం ఆదేశాలతో, గ్రామస్తుల సహాయ సహకారాలతో,గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని,అభివృద్ధి తిరుగు లేకుండా,ఉత్తమ గ్రామపంచాయతీకి వచ్చే దిశగా మార్పులు తీసుకొస్తానని అన్నారు. శుక్రవారం సిపిఐ పార్టీ మండల అధ్యక్షుడు తడికమళ్ళ యోబు సహాయ సహకారాలతో, గ్రామంలోని అన్ని వార్డులను కలియతిరిగారు. ప్రతి ఒక్కరికి అభివృద్ధి అంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైతుందని బొమ్మరెడ్డిని సర్పంచి అభ్యర్థిగా గెలిపించాలని ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని వేడుకొన్నారు.5వ వార్డులో పోటీ చేస్తున్న గడ్డం కృష్ణగౌను గుర్తుపై మీ ఓటు వేయాలని ప్రచారం చేశారు. ప్రచారం చేసిన వారిలో నిమ్మటూరి రామకృష్ణ, కాంగ్రెస్ అభిమానులు, సిపిఐ అభిమానులు, గ్రామస్తులు ఉన్నారు.

## గెలిపిస్తే రామచంద్రాపురం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..

♦ బీఆర్ఎస్ బలపరిచిన ఇండిపెండెంట్ అభ్యర్థి సుంకర నాగేశ్వరరావు..



**తల్లాడ, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి న్యూస్):** రామచంద్రపురం గ్రామపంచాయతీ ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి సుంకర నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రధానంగా డ్రైనేజీ సమస్య ఉందని గెలిచిన వెంటనే ఆ సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. పారిశుద్ధ్యన్ని మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. అదేవిధంగా గ్రామంలో ప్రజలకు శుద్ధి చేసిన తాగునీరును అందిస్తున్నానని తెలిపారు. అందరికీ నిత్యం అందుబాటులో ఉంటానని అన్నారు. అర్హులైన వారందరికీ పథకాలను అందిస్తానని వెల్లడించారు. తన ఎన్నికల గుర్తు కత్తెర గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని నాగేశ్వరరావు కోరారు.

## వెంగన్నపేటలో కాంగ్రెస్ అభ్యర్థి బోడా మౌనిక విస్తృత ప్రచారం..



**తల్లాడ, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని వెంగన్నపేట గ్రామపంచాయతీలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోడ మౌనిక విస్తృతంగా ప్రచారం చేపట్టారు. శుక్రవారం గ్రామంలోని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం చేపట్టారు. గ్రామంలో ప్రజలను కలుస్తూ తన ఎన్నికల గుర్తు ఉంగరం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు అనుమోలు బుద్ధిసాగర్, మాజీ ఎంపీటీసీ కొమ్మినేని ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ దొడ్డ రామకృష్ణ, సూరయ్య, దారెల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ శ్రీను, ఎక్కిరాల నాగేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పాత మిట్టపల్లిలో ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ అభ్యర్థి పోట్రు స్వప్న..

• ప్రజల నుండి కాంగ్రెస్ పార్టీకి అపూర్వ స్పందన..



**తల్లాడ, డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని పాత మిట్టపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పోట్రు స్వప్న ప్రచారంలో దూసుకుపోతున్నారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ తన ఎన్నికల గుర్తుకు కత్తెర గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ పోట్రు శరత్ బాబు సతీమణి స్వప్న కావడంతో గ్రామస్తులు ఆమెకు బ్రహ్మరథం పడుతున్నారు. మాజీ సర్పంచిగా ఆయన గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు. ఆర్థికంగా ఎంతో నష్టపోయి గ్రామ ప్రజల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో ఉన్న ఆమె ఈసారి గెలుపు సునాయాసం అవుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల నాయకులతో కలిసి ఆమె ప్రచారంలో తన ప్రాముఖ్యత చాటుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తన ఎన్నికల గుర్తు కత్తెరకు ఓట్లు వేసి గెలిపించాలని కోరుతున్నారు. కార్యక్రమంలో నాయకులు సురేష్ బాబు, మహబూబ్, కృష్ణార్జున్ తదితరులు పాల్గొన్నారు.